# బీసీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి





జయశంకర్ భూపాలపల్లి మార్చి 24(ఉదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండల కేంద్రంలో ఉన్న బీసీ హాస్టల్ లోని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని మహాదేవపూర్ తాసిల్దార్ కార్యాలయంలో జరిగే ప్రజావాణిలో తాసిల్దార్ కి వినతి పత్రం అందించినట్లు ఎస్ ఎఫ్ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజకుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు హాస్టల్ విద్యార్థులు గత మూడు సంవత్సరాల నుంచి అనేకమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మార్వో దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు గతంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేకమైన సర్వేలు చేసి సమస్యల పైన పత్రిక ప్రకటనలు కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు ఇప్పుటి వరకు బీసీ హాస్టల్ కు సంబంధించి అధికారులు పర్యవేక్షించ పోవడం బాధాకరం అన్నారు.

హాస్టల్ విద్యార్థులకు కనీసం మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సమస్యల పైన పలుమార్లు అధికారులను కలిసిన ఎలాంటి ప్రయోజనం లేదని తక్షణమే మహాదేవపూర్ బిసి హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# మిల్లెట్ కౌంటర్ కలెక్టరేట్‌లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి మార్చి 24(ఉదయం ప్రతినిధి)మిల్లెట్ కౌంటర్ ప్రతి రోజు కలెక్టరేట్‌లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ డిఆర్డీఓకు సూచించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మిల్లెట్ కౌంటర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మిల్లెట్ (సిరిధాన్యాలు) కౌంటర్ ను పరిశీలించారు. ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహించే దిశగా మిల్లెట్ ఉత్పత్తుల వినియోగాన్ని పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. కలెక్టరేట్ కు అనునిత్యం ప్రజలు వస్తుంటారని, అలాగే ప్రభుత్వ సిబ్బంది, కుటుంబ సభ్యులు కూడా వినియోగించాలని మిల్లెట్స్ వినియోగం వల్ల ఆరోగ్య సంరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వ సిబ్బందికి ఈ కౌంటర్ ఉపయోగపడుతుందని,కావున ప్రజలు మిల్లెట్ ఉత్పత్తులను సులభంగా తీసుకోవడానికి కలెక్టరేట్ ప్రాంగణంలో నిరంతరంగా ఈ కౌంటర్ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిల్లెట్స్ తినడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు పెరుగుతాయని, ఈ చర్య రైతులకు, ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలి

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



జయశంకర్ భూపాలపల్లి మార్చి 24(ఉదయం ప్రతినిధి) పోలీసులు ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన 21 మంది అర్జీ దారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని, ప్రతి కేసుపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు సమస్యలతో పోలీసు స్టేషన్ వచ్చినప్పుడు తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా చేసినప్పుడే పోలీసులపై నమ్మకం కలుగుతుందని అన్నారు.

# బొంతపల్లి ఆలయం అభివృద్ధి సంపూర్ణ సహకారం ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా,, పటాన్చెరు నియోజకవర్గం, గుమ్మడిదల మండలం మార్చి23(ఉదయం ప్రతినిధి): రాష్ట్రంలోనే ప్రముఖ శైవ క్షేత్రంగా పేరొందిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. దేవస్థానం నవహ్నిక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని సోమవారం దేవాలయం లో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పాలకవర్గం, దేవస్థానం పురోహితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల కాలంలో దేవాలయం అభివృద్ధికి తన వంతు సహకారం అందజేశానని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాపరెడ్డి, ఆలయ ఈవో శశిధర్, షేక్ హుస్సేన్, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా అవగాహన.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని డాక్టర్ జ్యోతి.**





ఖానాపురం మార్చి 24 ఉదయం ప్రతినిధి.ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని ఆశా కార్యకర్తలకు అంగన్వాడి టీచర్లకు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని డాక్టర్ జ్యోతి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ మల్యాల అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లతో కలిసి ర్యాలీ ర్యాలీ తీసి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, సూపర్వైజర్ దామోదర్ రెడ్డి,ఫార్మసిస్టు శ్రీనివాసచారి, హెల్త్ అసిస్టెంట్స్ భాస్కర్, రాంప్రసాద్ రెడ్డి, బద్రునాయక్, ఏఎన్ఎం రాగం సునీత, అంగన్వాడి సూపర్వైజర్ మాధవి, అంగన్వాడీ టీచర్లు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై తక్షణ చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి మార్చి 24(ఉదయం ప్రతినిధి) ప్రజావాణిలో ప్రజలు చేసిన దరఖాస్తులపై తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మండల, జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి 42 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వచ్చే సోమవారం ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించబడిన అంశాలపై నివేదిక అందించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిల్లికార్జున స్వామి కళ్యాణ వేడుకలలో పాల్గొన్న బిజెపి నాయకులు రవికుమార్ యాదవ్



శేర్లింగంపల్లి మార్చి23(ఉదయం ప్రతినిధి): శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మదినగూడ లో వేంచేసిన మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రవి కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఏంచేసియున్న మల్లికార్జున స్వామిని ఎందరో భక్తిశ్రద్ధలతో పూజిస్తున్నారని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం ఇక్కడ కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారని, ఇక్కడికి రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. ఈ ఆలయ కమిటీ సభ్యులు ఎంతో భక్తి శ్రద్ధలతో అనునీత్యం పూజలు నిర్వహిస్తున్నారని తద్వారా అందరికీ ఆ దేవుని ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కొమరవెల్లి మల్లన్న స్వామి ఎంత మహిమాన్వితులో ఈయన కూడా అంతే మహిమ గల దేవుడని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు లక్ష్మీనారాయణ గౌడ్, కిషోర్ గౌడ్ ,నాగుల్ గౌడ్,
రమేష్ యాదవ్, శివకుమార్, యాదగిరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం.

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.**





ఖానాపురం మార్చి 24 ఉదయం ప్రతినిధి.మండలంలోని మంగళవారిపేట గ్రామానికి చెందిన అందె సరోజన ఇటీవలే మృతిచెందగా మృతురాలి చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పూలమాల వేసి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి మృతురాలి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రాధారపు అశోక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ జల్లి మధు, బీజేవైఎం అధ్యక్షుడు ఆకుల హేమంత్, నాయకులు నార్లపురం పాపయ్య, కలకోటీ సహదేవ్, ఎర్ర కళ్యాణి, షేక్ ఖలీల్, అందె నాగార్జున, అందె రాము, అందె లక్ష్మణ్, ఎస్.కె అహ్మద్, జలగం ఇజ్రాయిల్, యాసరపు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మినార్ లను ధ్వంసం కేసులో నిందితుల అరెస్ట్



జయశంకర్ భూపాలపల్లి మార్చి 24(ఉదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండల కేంద్రంలోని ముస్లిం మైనారిటీ లకు సంబంధించిన ఖబ్రస్తాన్ ప్రహరీ గోడ మినార్ లను ధ్వంసం చేసిన కేసులో పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి అన్నారు సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో పాత్రికేయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఆదివారం రాత్రి మినార్లను ధ్వంసం చేశారని అందిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించి సాంకేతిక ఆధారాలను ఉపయోగించి మహాదేవపూర్ గ్రామానికి చెందిన నిందితులు నస్పూరి సాగర్ అలియాస్ సాయి, జోడు పవన్ లను అదుపులోకి తీసుకొని విచారించామని అన్నారు. నిందితులు మద్యం త్రాగిన మత్తులో ధ్వంసం చేశామని అంగీకరించినట్లు వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. ప్రశాంత వాతావరణంలో శాంతి భద్రతలకు విఘాతం కల్పించేలా వ్యవహరించిన కేసును చెందించిన మహాదేవపూర్ సీఐ రామచంద్రరావు, ఎసై లు పవన్, తమాషా రెడ్డి, తిరుపతి, లతోపాటు పోలీసులను డిఎస్పి రామ్మోహన్ రెడ్డి అభినందించారు. దీనిపై ఎవరైనా సోషల్ మీడియాలో తప్పుడు వదంతులు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఐపీఎల్ బెట్టింగ్ లకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు

# రంజాన్ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ అరెపూడి గాంధీ



శేరిలింగంపల్లి మార్చి23(ఉదయం ప్రతినిధి): శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని మాదాపూర్ డివిజన్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి పిఎసి చైర్మన్ అరిగిపూడి గాంధీ మరియు శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ అరిగిపూడి గాంధీ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వంగా ప్రతి ఒక్కరు మతసామరస్యంతో మెలుగుతూ రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కలిసిమెలిసి చేసుకొని గొప్ప పండుగని ఆయన కొనియాడారు. సోమవారం మాదాపూర్ డివిజన్లో గల నవభారత్ నగర్ కాలనీలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు నిర్వహించటం సంతోషించదగిన విషయమని ఆయన అన్నారు. హిందూ, ముస్లింలు ఒకరికొకరు గౌరవించుకుంటూ మతసామరస్యంతో జరుగుకునే పండగ రంజాన్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున హిందూ ,ముస్లింలు మరియుస్థానిక నాయకులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త మృతి





నిజాంసాగర్, మార్చి 23(ఉదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త మెంగారం భీమయ్య పిట్లం నిజాంసాగర్ రహదారి పక్కన ఉన్న తన పంటపొలంలో వరికి నీరు పారిస్తుండగా గుండెపోటు రావడంతో స్థానికులు గమనించి హుటాహుటీనా ఆయనను హైదరాబాద్ ఆసుపత్రికి అంబులెన్సులో తరలించారు. ఈ క్రమంలో మార్గమధ్యలో ఆయన మరణించారు. సోమవారం రోజున మాగి గ్రామంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ప్రస్థుతం ఉపముఖ్యమంత్రిగా ఉన్న భట్టి విక్రమార్క గతంలో పాదయాత్రలో భాగంగా నిజాంసాగర్ నుండి పిట్లం వెళుతుండగా మెంగారం భీమయ్య పంటపొలం వద్ద తన కాన్వాయి కొద్దిసేపు నిలిపివేసి రైతులకు గల సమస్యలను బీమయ్యతో ఆప్యాయంగా మాట్లాడి తెలుసుకున్నారు. బీమయ్య మృతిపట్ల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిదులు, గ్రామపెద్దలు తమ సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబీకులకు తమ సానుభూతిని వ్యక్తపరిచారు.

# ఇంటి పన్ను సకాలంలో చెల్లించాలి...

**మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్**



మెట్ పల్లి మార్చి 24 (ఉదయం విలేఖరి) పట్టణ ప్రజలు ఇంటి పన్ను సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్ అన్నారు సోమవారం మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ ఆదేశాల మేరకు పట్టణంలోని పలు గృహాలు షాపింగ్ కాంప్లెక్స్ లో ఇంటి పన్ను వసూలు చేసి రసీదులను అందజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్ తో పాటు బిల్ కలెక్టర్లు అనిల్ నరేష్ చందు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వన మహోత్సవం



వెల్దండ మార్చ్ 24 (ఉ దయం ప్రతినిధి) మండల కేంద్రంలో సోమవారం ఘనంగా వనమహోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా కుటుంబాల సమేతంగా వ్యవసాయ పొలాల వద్ద చెట్ల క్రింద మహిళలు వంట వార్పు చేపట్టి వనదేవత కు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి సామూహికంగా భోజనాలు చేశారు అనంతరం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి సంతోషంగా గడిపారు ఆర్యవైశ్యులు వన మహోత్సవంలో ప్రత్యేక తగా నిలిచారు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పూరి వజ్ర లింగం, పూరి ఎర్ర వజ్ర లింగం, కుమారస్వామి, ఈశ్వరయ్య, రాజయ్య, పూరి శివ, పూరి రమేష్, కిరణ్, సైదులు, పూరి భాగ్యలక్ష్మి, పూరి నాగలక్ష్మి, మిర్యాల పద్మ, ఉప్పు జ్యోతి, తో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రపంచ టీ.బి,దినోత్సవ సందర్భంగా ర్యాలీ



మార్చి 24 దమ్మపేట, (ఉదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రపంచ టీ,బి, దినోత్సవం సందర్భంగా దమ్మపేట ర్యాలీ నిర్వహించటం జరిగింది. ఈ ర్యాలీ లో డాక్టర్ మణిదీప్ మాట్లాడుతూ టి, బి, జబ్బు యొక్క లక్షణములు, జబ్బు పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, మరియు మందుల ఆవశ్యకతను తెలియచేయటం జరిగింది. ఈ ర్యాలీ లో దమ్మపేట డాక్టర్ మణిదీప్, డాక్టర్ షఫీ, ఆశ వర్కర్లు ఏఎన్ఎమ్స్ మరియు వైద్య [redacted] పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు...

## జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్



జగిత్యాల మార్చి 24 (వుదయం ప్రతినిధి) జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా తేదీ 24 3 2025 సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 20 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను పరిశీలించారు ఈసందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ప్రతి కేసుపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈసందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు

# ధరణి దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి...

## జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్




జగిత్యాల మార్చి 24 (వుదయం ప్రతినిధి) సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీవోలు తహసిల్దార్లు అదనపు కలెక్టర్ బిఎస్ లత తో కలసి సమీక్ష నిర్వహించారు ఆయా మండల వారిగా ధరణి దరఖాస్తులు వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ పెండింగ్లో వున్న అన్ని దరఖాస్తు ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు అనంతరం రానున్న రబీ ప్యాడి సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కావలసిన అన్ని మౌలిక వసతులు సౌకర్యం కల్పించాలని మి పరిధిలోని ఐకెపి కేంద్రాలను సందర్శించి కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించాలని తహసిల్దార్లకు ఆదేశించారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత ఆర్డీవో శ్రీనివాస్ తహసీల్దార్లు పాల్గొన్నారు

# గంజాయి అమ్ముతూ పట్టుబడిన ఇద్దరి యువకుల అరెస్టు...

## రెండు కిలోల రెండు వందల గ్రాముల గంజాయి రెండు సెల్ ఫోన్లో పట్టివేత... వివరాలు వెల్లడించిన డిఎస్పి రాములు



కోరుట్ల మార్చి 24 (వుదయం ప్రతినిధి) జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెట్పెల డివిజన్ పోలీస్ అధికారి ఏ రాములు పర్యవేక్షణలో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు ఆధ్వర్యంలో మేడిపల్లి మండల శివారులోని ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ కట్లకుంట రోడ్డు మీదుగా గంజాయి తరలిస్తున్నరనే సమాచారం తెలియగానే వెంటనే మేడిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ జే శ్యామ్ రాజ్ తన సిబ్బంది తో కలసి మేడిపల్లి శివారులోని ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ వద్ద కట్లకుంట రోడ్డుకు చేరుకునేసరికి ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు వెంటనే పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు వారిని పట్టుకొని విచారించగా యువకులు గంజాయి అమ్ముతున్నట్టు తేలింది మెట్పల్లి పట్టణంలో నివాసం ఉంటున్న గోల్కొండ హరీష్ (తండ్రి శంకర్ కులం ఎస్సి) మెట్పల్లి పట్టణ శాంతినగర్ లో నివాసం ఉంటున్న బొల్లంపల్లి అభిషేక్ విష్ణువర్ధన్ (కులం గోసంగి) వీరి ఇద్దరు వద్దనుండి సుమారు రెండు కిలోల రెండు వందల గ్రాముల గంజాయిని రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు ఇట్టి గంజాయి విలువ సుమారు 1,00,000/-రూపాయల ఉంటుందని డిఎస్పి రాములు తెలిపారు వీరు ఇద్దరు ఒరిస్సాకు చెందిన దీపక్ సూరజ్ అనే వ్యక్తుల నుండి తక్కువ ధరకు గంజాయి కోనుగోలు చేసి వాటిని చిన్న చిన్న ప్యాకెట్ లు గా చేసి జగిత్యాల జిల్లా మెట్ పల్లి కోరుట్ల జగిత్యాల పరిసర ప్రాంతాల గ్రామాలలో అధిక ధరకు అమ్ముతున్నట్లు తెలిపారు వీరిపై గతంలో మెట్ పల్లి మేడిపల్లి పోలీస్ స్టేషన్ లలో గంజాయి కేసులు నమోదు అయ్యాయి నిందితుడలపై మేడిపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించరు ఈ కేసులో పరారిలో ఉన్న మరొక నిందితుడైన దీపక్ సూరజ్ ను త్వరలో పట్టుకొని కోర్టులో హాజరు పరుస్తామని మెట్ పల్లి డిఎస్పి రాములు తెలిపారు నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు మేడిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ జి శ్యామ్ రాజ్ సిబ్బంది అనిల్ కుమార్ చంద్ర శేఖర్ రాజశేఖర్ మహేశ్వర్ భగవాన్ లను మెట్ పల్లి డిఎస్పి రాములు నగదు బహుమతితో అభినందిచారు అనంతరం మెట్ పల్లి డిఎస్పి రాములు మాట్లాడుతూ యువత ఎవరు కూడా మత్తు పదార్థాలు గంజాయి సేవించ రాదని ఒక వేళా ఇట్టి చట్ట వ్యతిరేక పనులు చేస్తే వారిపైన కటిన చర్యలు తీసుకుంటామని తెలిపారు

# ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాలలో బ్యాంకు ఉద్యోగాలపై అవగాహన సదస్సు...





జగిత్యాల మార్చి 24 (వుదయం ప్రతినిధి) జగిత్యాల ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాలలో సోమవారం బ్యాంకింగ్ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలపై ప్రత్యేకంగా శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకు కోచింగ్ సెంటర్ నంద్యాల వారిచే అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ గురు రాఘవేంద్ర కోచింగ్ సెంటర్ నంద్యాల చైర్మన్ డాక్టర్ పి దస్తగిరి రెడ్డి పాల్గొని ఐబీపీఎస్ ఎస్ ఎస్ పి సి జి ఎస్ సి హెచ్ ఎస్ ఎల్ ఎం టి ఎస్ రైల్వేస్ స్టేట్ గవర్నమెంట్ నోటిఫికేషన్ ఎప్పుడు విడుదలవుతాయి అలాగే అందులో సిలబస్ తో పాటు మోడల్ పేపర్స్ వివరించి ఎన్ఎస్వి డిగ్రీ కళాశాల కోచింగ్ సెంటర్ వారి సౌజన్యంతో విద్యార్థులందరికీ ఉచితంగా బ్యాంకు కోచింగ్ కు సంబంధించిన మెటీరియల్ అందించడం జరిగింది. దీనితో పాటు ప్రతిరోజు ఉదయం సాయంత్రం ఉచితంగా ఆన్లైన్లో కోచింగ్ అందించబడుతుందని ప్రతి విద్యార్థి కూడా విధిగా ఇండస్ట్రీ డిగ్రీ కళాశాల బ్యాంకు కోచింగ్ వారు అందిస్తున్న కోచింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని సాధారణ విద్యార్థి ఒక ఆలోచన విధానం డిగ్రీ పూర్తయి పీజీ పూర్తయిన తర్వాత ఉద్యోగాల వైపు ఆలోచిస్తున్నారు కానీ పదవ తరగతి పాస్ అవ్వగానే పదవ తరగతి క్వాలిఫికేషన్ తో ఉండే ఉద్యోగాలకు ఎప్పటికప్పుడు అప్లై చేస్తూ పై చదువులను కొనసాగించాలని అలాగే డిగ్రీ ప్రథమ సంవత్సరం నుండి డిగ్రీ తో పాటు అర్థమెటిక్ రీజనింగ్ పై ప్రత్యేక పట్టు సాధించి డిగ్రీ పూర్తయ్యలకు బ్యాంకు రంగంలో కాకుండా కార్పొరేట్ రంగంలో ఉద్యోగ సాధనకు అర్థమెటిక్ రీజనింగ్ ముఖ్యమని తెలుసుకొని ప్రతి విద్యార్థి కూడా ప్రిపరేషన్ ప్రారంభిస్తే బ్యాంకింగ్ ఉద్యోగాన్ని డిగ్రీ పూర్తిలోపు సాధించవచ్చునని తెలుపుతూ ఉచితంగా అందించే ఆన్లైన్ క్లాసులను వినియోగించుకొని ఉద్యోగాలు సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఆది రామకృష్ణ అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్ ప్రిన్సిపాల్ గోపి మునిందర్ రెడ్డి కస్తూరి మల్లికార్జున్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ముండ్ర వెంకటేశ్వరరావు మృతి తీరని లోటు.... పి సి సి డెలిగేట్ లక్ష్మీనారాయణ




కోదాడ టౌన్ మార్చి 24(వుదయం) కోదాడ పబ్లిక్ క్లబ్ శాశ్వత సభ్యుడు ముండ్రా వెంకటేశ్వరరావు మృతి తీరని లోటని టీ పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన ముండ్ర వెంకటేశ్వరరావు మృతదేహానికి పబ్లిక్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పట్టాభి రెడ్డి, బొల్లు రాంబాబు లతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వెంకటేశ్వరరావు మృతి సమాజానికి తీరని లోటు అని , పబ్లిక్ క్లబ్ అభివృద్ధికి ఆయన శక్తి వంచన లేకుండా కృషి చేశారని అన్నారు . అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలగందుల నరసయ్య, ఉపాధ్యక్షులు వేనేపల్లి సత్యనారాయణ, మేకల వెంకట్రావు, చింతలపాటి చంద్రశేఖర్, ఆవుల రామారావు, రామినేని శ్రీనివాసరావు, సుంకరి సత్యనారాయణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ సంక్షేమంపై బీఆర్ఎస్ బీజేపీ తప్పుడు ప్రచారం...

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'గల్ఫ్ భరోసా' ను ఓర్వలేకపోతున్న ప్రతిపక్షాలు

కోరుట్ల మార్చి 23 (వుదయం ప్రతినిధి) గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం జీఓ జారీ చేసిన తద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తగిన నిధులు విడుదల చేసి గల్ఫ్ కార్మికులకు ఆపద్బాంధవుడు అయ్యాడని తెలంగాణ 'గల్ఫ్ కాంగ్రెస్' అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు గత సంవత్సర బడ్జెట్ లో కేటాయింపులు లేకున్నా ప్రత్యేక నిధులు విడుదల చేసి గల్ఫ్ మృతుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లింపులు చేసిన రేవంత్ రెడ్డి గొప్ప మానవతావాది అని ఆయన కొనియాడారు ప్రస్తుత బడ్జెట్ లో కేటాయింపులు లేవని ప్రతిపక్షాలు కొన్ని సంఘాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని నరేష్ రెడ్డి ఆరోపించారు సమగ్ర ఎన్నారై పాలసీ ప్రకటించి గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసిన తర్వాత ప్రభుత్వం తగినన్ని నిధులు విడుదల చేస్తుందని ఆయన స్పష్టం చేశారు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్ లో 500 కోట్ల రూపాయలు కేటాయించాలనే డిమాండ్ కు ఒక ఉద్యమ కారుడిగా తాను కట్టుబడి ఉన్నానని నరేష్ రెడ్డి తెలిపారు గల్ఫ్ కార్మికుల సంక్షేమం విషయంలో తొమ్మిదిన్నర ఏళ్ళలో కేసీఆర్ కేటీఆర్ కవిత లు ఏం చేశారు? ఆర్థిక మంత్రులుగా పని చేసిన ఈటల రాజేందర్ తన్నీరు హరీష్ రావు గల్ఫ్ సంక్షేమానికి బడ్జెట్ లో ఎంత కేటాయించారు? 2018-19 లో 100 కోట్ల రూపాయలు కేటాయించిన ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని నరేష్ రెడ్డి అన్నారు 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం ఎలక్షన్ మేనిఫెస్టో లో గల్ఫ్ కార్మికులు ఎన్నారైల సంక్షేమం పేరుతో ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఆయన స్పష్టం చేశారు గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్ల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ లో ప్రవాసీ ప్రజావాణిని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వివరించారు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ఈ బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం ఏమైనా కేటాయింపులు చేసిందా? గల్ఫ్ వలసల విషయం కేవలం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశమేనా? కేంద్ర ప్రభుత్వానికి ఏం బాధ్యత లేదా? అని ఆయన ప్రశ్నించారు పాస్ పోర్టు ఆఫీసులు ఎయిర్ పోర్టుల నిర్వహణ ఎమిగ్రేషన్ విదేశాల్లోని ఇండియన్ ఎంబసీలు కేంద్ర ప్రభుత్వ అజమాయిషీ లోనే పని చేస్తాయి మన వాళ్ళు పంపే విదేశీ మారక ద్రవ్యం నేరుగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని రిజర్వ్ బ్యాంకు లోనే జమ అవుతుందని ఆయన అన్నారు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా గల్ఫ్ వలస కార్మికులకు 2 లక్షల రూపాయలు జీవిత బీమా కల్పిస్తామని బీజేపీ ఇచ్చిన హామీ ఏమైందని నరేష్ రెడ్డి ప్రశ్నించారు

# మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన వి అనిల్ కుమార్



మెట్ పల్లి మార్చి 24 (వుదయం విలేఖరి) మెట్పల్లి నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్గా వి అనిల్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ కు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఏదైనా అనుమానాస్పద కార్యకర్తల పాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు అలాగే రోడ్డు భద్రత ప్రమాదాల నివారించడానికి ప్రజలు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు ముఖ్యంగా యువకులు అతివేగంగా వాహనాలు నడపకుండా జాగ్రత్తలు వహించాలని కోరారు సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు ఆన్లైన్ మోసాలకు గురికాకుండా వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని తెలిపారు మహిళల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు మహిళలు ఎలాంటి సమస్య ఎదుర్కొన్న వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తనను సంప్రదించవచ్చునని తెలిపారు ప్రజల సహకారంతో మెట్పల్లిలో శాంతిభద్రతలను పరిరక్షించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు శాంతిభద్రతల కు ఆటంకం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం...

## ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుంది... కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు



మెట్ పల్లి మార్చి 23 (వుదయం విలేఖరి) అనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్యతరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు సోమవారం మెట్పల్లి పట్టణ జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్ లో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోనీ మెట్పల్లి పట్టణ మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి 12 లక్షల 41 రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# జువ్వాడి నర్సింగరావు మర్యాదపూర్వకంగా కలిసిన కమిషనర్ మారుతి ప్రసాద్



కోరుట్ల మార్చి 24 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ కమిషనర్ గా సోమవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మల్లె మారుతి ప్రసాద్ మెట్పల్లి పట్టణంలో గల జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువాడి భవన్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు

# జాతీయస్థాయి షటిల్ క్రీడల్లో గడ్డం కేశవమూర్తి అత్యుత్తమ ప్రతిభ




హనుమకొండ, మార్చి 24(వుదయం జిల్లా ప్రతినిధి) : గోవాలో ఐదు రోజులపాటు జరిగిన నలభై ఏడవ భారత మాస్టర్స్ (వెటరన్) నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీల్లోహనుమకొండ జేఎన్ఐఎస్ క్రీడాకారుడు, వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి అత్యుత్తమ ప్రతిభ వెటరన్ విభాగం 55 ప్లస్ లో ఆయన గుజరాత్ , రాజస్థాన్ , జట్టు క్రీడాకారులను సునాయాసంగా ఓడించారు. జాతీయస్థాయి మెయిన్ డ్రాలో ప్రవేశించి ఝూర?ండ్ జట్టు క్రీడాకారులపై 21-13, 21-11 స్కోరుతో విజయం సాధించారు. ఆరుపదుల వయసులో అద్భుత ఆటతో అందరిని ఆకట్టుకున్న గడ్డం కేశవమూర్తికి బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ( బాయ్) జాతీయ ప్రధాన కార్యదర్శి సందీప్ , చీఫ్ కోచ్ త్రిలోక్ శుక్ల ప్రశంసా పత్రం అందజేశారు.గోవాలో జరిగిన ఈ పోటీల్లో వరంగల్ జిల్లా నుంచి 18 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. టీ బి ఏ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో 55 ప్లస్ షటిల్ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ క్రీడాకారులు గడ్డం కేశవమూర్తి, కొత్తగట్టు సుధాకర్,కొలుగూరి ప్రభాకర్ రావు, పీచు రాజిరెడ్డి, కోట రమణారెడ్డి, పూజారి విజయకుమార్, పొరిక విజయ్ కుమార్, కోమాకుల మధుకర్, పడాల రాజు ప్రసాద్, ఎండ్ల బిక్షపతి,సుద్దాల సంపత్, వీసం మహేందర్రెడ్డి తదితరులు వెళ్లిన వారిలో ఉన్నారు. జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గడ్డం కేశవమూర్తి, కొత్తగట్టు సుధాకర్ లను బొద్ధి రెడ్డి ప్రభాకర్ రెడ్డి తోపాటు,షటిల్ కోచులు కూరపాటి రమేష్, మాడిశెట్టి శ్రీధర్ , సహచర క్రీడాకారులు వైవి రాజేందర్ , చల్ల రాజు , విక్రం రెడ్డి, , గుడి దేవేందర్ రెడ్డి, కట్ల శ్రీనివాన్ క్రీడాకారులందర్నీ అభినందించారు.

గోవాలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి మెరిటేరియస్ సర్టిఫికెట్లు సాధించడం పట్ల టీ బి ఏ అభినందనలు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్ ,టి యు డబ్ల్యూ జే వరంగల్ జిల్లా, అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్ తోపాటు,వలువురు జర్నలిస్టులు కేశవమూర్తిని అభినందించారు.

# గణిత శిక్షణ శిబిరానికి హాజరైన విద్యార్థులకు అభినందన



హనుమకొండ, మార్చి 24(వుదయం జిల్లా ప్రతినిధి) : యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు పి. సాయికిరణ్, సంధ్యా రాణి ప్రతిష్టాత్మక మ్యాథమెటిక్స్ ట్రైనింగ్ అండ్ టాలెంట్ సెర్చ్ ప్రోగ్రామ్ ఎంపికై ఈనెల 17 నుంచి 22 వరకు వారం రోజులపాటు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో శిక్షణ పొందినారు.

దేశంలోనే అత్యంత ప్రాముఖ్యత గల గణిత శిక్షణా శిబిరాలలో ఎంటీటిఎస్కు అధిక ప్రాధాన్యత ఉన్నది. మారుమూల ప్రాంత విద్యార్థులకు ఆధునిక గణితమును నేర్పించడంతో పాటు సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేకంగా రూపొందించబడింది. వారం రోజులపాటు 40 మంది విద్యార్థులకు నెంబర్ సిస్టం, ఆల్జీబ్రా, సెట్ థియరీ, హెూమోజీనియస్, నాన్ హెూమోజినిస్ ఈక్వేషన్స్ గురించి అవగాహన కల్పించి వారి చేత సమస్యల పరిష్కార సాధన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జ్యోతి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గణిత విభాగా ఇన్చార్జి అధిపతి డాక్టర్ టి నాగయ్య మరియు డాక్టర్ అంజన్ రావు డాక్టర్ రహమాన్ పాల్గొన్నారు.

# 24 ఏ ఎస్ పి టి 6 రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్న జెసిబి

## గట్టుగూడెంలో అక్రమ మట్టి త్రవ్వకాలు



మార్చి 24 దమ్మపేట, (వుదయం ప్రతినిధి ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలోని గట్టుగూడెం గ్రామంలో అక్రమంగా మట్టి త్రవ్వకాలను నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు స్థానిక రెవెన్యూ అధికారులు సిబ్బందితో కలిసి సంఘటన స్థలం పై రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ట్రాక్టర్ డ్రైవర్లు వాహనాలతో పలాయనం చిత్తగించగా సంఘటనా స్థలంలో ఉన్న జేసీబి ని, పోలీసులు స్వాధీనం చేసుకుని స్థానిక తాసిల్దార్ కార్యాలయానికి తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే-2025 ఉత్సవాల కమిటీ సమావేశం

రాజేంద్రనగర్, మార్చి 24(ఎ.ఎం.ఎస్): రాజేంద్రనగర్ శాసన సభ్యులు టీ. ప్రకాష్ గౌడ్‌ను మహాత్మా జ్యోతిరావు పూలే-2025 ఉత్సవాల కమిటీ సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు పూర్తి సహాయ సహకారాలు అందించనున్నట్లు ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు కె. కృష్ణమ చారి, మాజీ అధ్యక్షులు డి. సత్యనారాయణ ముదిరాజ్, ప్రస్తుత అధ్యక్షులు బండారి శంకర్, ఇతర కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.